# విఘ్నేశ్వరుడికి వీడ్కోలు









## టీఎన్జీవోస్ వినాయక శోభాయాత్ర

టీఎన్జీవోస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం నుంచి శుక్రవారం నిమజ్జ నోత్సవ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగిం ది. భజంత్రీల నడుమ మంగళహారతులు కన్నుల పండువగా సాగాయి. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండేటి యోగేశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో విశేషంగా సహకరించిన దాతలకు కమిటీ బాధ్యులు అభినందన సన్మానం చేశారు. మహిళలు, పిల్లలు కేరింతలు కొడుతూ "గణపతి బప్పా మోరియా" నినాదాలతో నృత్యాలు చేస్తూ ఎన్జీవోస్ కాలనీ వీధుల్లో శోభాయాత్ర కొనసాగింది. అనంతరం వినాయక విగ్రహాన్ని ఇందారం గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అశోక్, ఏవో హనుమంతరావు, కమిటీ బాధ్యులు పొన్న మల్లయ్య, సైదం మొండయ్య, హబీబ్ హుస్సేన్, శ్రీపతి బాబురావు, నాగేశ్వర్, రామ్మోహన్, మహిళలు అరుణ, సప్న, స్వప్న, స్వర్ణలతో పాటు భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**శెనార్తి మీడియా, మంచిర్యాల**

















# రూ.700 కోట్ల అవినీతి విచారణ ఏమైంది..

- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మౌనమెందుకో
- రైస్ మిల్లర్లపై చర్యలు ఏ దశలో ఉన్నాయో చెప్పాలి
- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు
- వివరాలు బయట పెట్టాలని డిమాండ్

**శెనార్తి మీడియా, మంచిర్యాల(లక్షెట్టిపేట):**

వడ్ల కొనుగోలు వ్యవహారంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని జడ్పీ తీర్మానం ఆమోదించి, సీబీసీఐడీ విచారణ కోరినప్పటికీ ఆ విషయంపై ఎటువంటి సమాధానం ఇవ్వకుండా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మౌనం వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు విమర్శించారు. పట్టణంలోని ఐబీ విశ్రాంత భవనంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివాకర్ రావు మాట్లాడుతూ, రైతుల సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే నిర్ల క్ష్యం యూరియా కొరతకు దారితీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడం అన్యాయమని అన్నారు. ఇంటింటికీ ఎరువులు పంపుతానని రైతులను తప్పుదారి పట్టించిందని మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతులకు ఎప్పుడైనా యూరియా కష్టాలు ఎదురయ్యాయా అని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు అవకతవకలు, రైస్ మిల్లర్లపై చర్యలు ఏ దశలో ఉన్నాయో ఎమ్మెల్యే స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం నేరుగా 2 కిలోల చొప్పున దోచుకు న్నారని ఆయన ఆరోపించారు. బోనస్ ఇస్తామని హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారని గుర్తుచేశారు. గూడెం ఎత్తిపోతల పథకానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని, కడెం కెనాల్ దెబ్బతిన్నప్పుడు తానే మరమ్మత్తులు చేపట్టినట్లు వివరించారు. ఎత్తిపోతల పనుల్లో అన్ని జిల్లాల్లో వాడినట్లుగానే నాణ్యమైన పైపులే వాడినట్లు చెప్పారు. దివాకర్ రావు మాట్లాడుతూ, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఎమ్మెల్యే కింది స్థాయి కార్యకర్తలతో తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని, నిజంగా ధైర్యం ఉంటే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి సమాధానం ఇవ్వాలని సవాల్ విసిరారు. వినా యక నిమజ్జనం అనంతరం ఎమ్మెల్యే అవినీతి, అక్రమాల జాబితాను బయటపెడతామని హెచ్చరించారు. ప్రతి పనిలోనూ లబ్ధి కోసం మాత్రమే పనిచేస్తున్న ఎమ్మెల్యే ఇప్పటికైనా ప్రజలకు నిజం చెప్పాలని లేకపోతే క్షమాపణలు చెప్పాలని దివాకర్ రావు డిమాండ్ చేశారు. వర్షాల వలన పంటనష్టం అంచనా వేయకుండానే కేంద్ర మంత్రులను